ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 10 డిసెంబర్, 2025 | పేజీలు : 06

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్



ప్రజాపక్షం/వలిగొండ : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా రెండవ విడత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులు బాధ్యతతో, పారదర్శకంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఎన్నికలు జరుగుతున్న వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ వలిగొండ మండలంలో ఎంత మందికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని, ఈరోజు ఎంత మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకున్నారని అడిగి తెలుసుకున్నారు. నేడు కూడా అవకాశం ఉంది కాబట్టి కొంతమంది ఓటర్లు వినియొంచుకుంటారని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను గుర్తించి వారికి బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని తిరిగి సదరు ఓటరు తన ఓటు తన ఓటు బ్యాలెట్ బాక్సులో వేసే వరకు సంబంధిత అధికారులు గమనించాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి అధికారి సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ సామగ్రిని పరిశీలించి ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామ పోలింగ్

తరువాయి 2లో

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు**

ప్రజాపక్షం/ చండూరు : పల్లె వాకిట ఎన్నికల సందడి మొదలైనందున ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నుండి చండూరు సెంటర్ వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాలతో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ప్రతీ ఎన్నికలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న



దని చెప్పారు. దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి పట్టు కొమ్మలు గ్రామాలు. అలాంటి గ్రామాలలో నేడు ఎన్నికల కోలాహలం నడుస్తున్నది. పార్టీ గుర్తులు లేకుండా జరుగుతున్న ఈ ఎన్నికలు గ్రామాభివృద్ధికి దిక్సూచిగా నిల్వనున్నాయి.పజాస్వామ్యానికి పునాది అయిన ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినందున ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితిజలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుస్సెర్ల సత్యనారాయణ, చండూర్ ఎండిఓ యాదగిరి ఎమ్మార్వో రమాకాంత్, ఎంఈఓ సుధాకర్ రెడ్డి, ప్రదాన ఉపాధ్యాయులు కోటేశ్వర్ రెడ్డి, అనిల్, మెట్టు మధు, గణేష్, శ్రీకాంత్ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అంతా గప్‌చుప్..!

## తొలివిడత ప్రచారానికి తెర

**స్థానిక సంస్థల ఎన్నికల తొలివిడత ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలకు తెర పడింది. ఎన్నికల బరిలో నిలిచిన ఆయా పార్టీల అభ్యర్థులు గత 10 రోజులుగా గ్రామాల్లో తమ ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రచారం ముగియడంతో గ్రామాల్లో అంతా గుప్‌చుప్ అయ్యింది.**

ప్రజాపక్షం/సూర్యాపేట : సూర్యాపేట జిల్లాలో మొదటి విడుత ఎన్నికల పోలింగ్ ఈనెల 11వ తేదీన జరగనుంది. ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు మధ్యాహ్నం ఓట్లను లెక్కింపు చేసి అనంతరం ఫలితాలను అధికారులు ప్రకటించనున్నారు. మొదటి విడుత ఎన్నికలు ఆత్మకూర్(ఎస్), జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నాగారం, నూతనకల్, తిరుమలగిరి, తుంగతుర్తి, సూర్యాపేట మండలాల పరిధిలో 159 గ్రామ పంచాయితీలకు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సర్పంచ్ బరిలో 473 మంది, వార్డుల్లో 2911 మంది అభ్యర్థులు నిలిచారు. వీరి భవితవ్యం మరో 48 గంటల్లో ఓటర్లు తేల్చనున్నారు. నామినేషన్ దాఖలు చేసుకున్న నాటి నుండి మొదలుకొని ప్రచారం సమయం ముగిసే వరకు ఆయా పార్టీల నుండి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు తమకు ఓట్లు వేయాలని ఇంటింటికి వెళ్ళి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. తమను ఎన్నికల్లో గెలిపిస్తే అది చేస్తాం ఇది చేస్తామంటూ వారికి ఆశలు కల్పించారు. ఓటర్లకు కొంత నగదుతోపాటు మందు, విందులు ఇచ్చి మచ్చిక చేసుకునేందుకు తెగ ప్రయత్నం చేశారు. ర్యాలీలు,

తరువాయి 2లో

# మండల రాజకీయాల్లో కొత్త జోష్

## ఎన్నికల గుర్తులు ఖరారు
## ప్రచారానికి సిద్ధమవుతున్న అభ్యర్థులు

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం రోజురోజుకు ఉధృతం అవుతుంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అభ్యర్థులకు అధికారికంగా గుర్తులు కేటాయించడంతో రాజకీయ రంగం క్షణాల్లోనే ఉత్సాహంతో మారుమోగింది. గుర్తుల కేటాయింపుతో చాలావరకు పోటీ తుది ఆకారాన్ని సంతరించుకోవడం, ప్రచారమే కీలక దశగా మారడం విశేషం. గుర్తుల కేటాయింపుతో మద్దతుదారుల కేకలతో హోరెత్తింది. అభ్యర్థులు చేతికి గుర్తుల కేటాయింపు పత్రాలు అందుకున్న వెంటనే వారి అనుచరులు బాణాసంచా, కేకలతో మరికొందరు ప్రజాభిమానమే తమకు

తరువాయి 2లో

| | | |
|---|---|---|
| 25 | Biscuit<br>బిస్కట్ |  |
| 26 | Flute<br>వేణువు |  |
| 27 | Chain<br>చెయిన్ |  |
| 28 | Chappals<br>చెప్పులు |  |
| 29 | Balloon<br>గాలి బుడగ |  |

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దు

## ఎస్‌పి కె నరసింహ



ప్రజాపక్షం/సూర్యాపేట : డబ్బు, మద్యం, బహుమతులు అంటూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దని జిల్లా ఎస్‌పి కె నరసింహ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా మొదటి విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు జరగనున్న సూర్యాపేట, ఆత్మకూర్(ఎస్), నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి, అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి ఈ ఏనిమిది మండలాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచారం ముగిసినట్లు వివరించారు. ఎవరు కూడా ప్రచారం చేయవద్దని సూచించారు. ఓటర్లు కాని వారు ఈ ఏనిమిది మండలాల్లో ఉండకూడదని కోరారు. ఎన్నికల నియమావళి పట్ల, ఓటు హక్కు పట్ల, ఎన్నికల ప్రాముఖ్యత పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఓటర్లు, అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలన్నారు. ఓటర్లు వరుస క్రమంలో నిల్చొని వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు ఓటు హక్కు ముందుగా వినియోగించుకునే అవకాశం కల్పించామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చెరవద్దని, 100 మీటర్ల పరిధిలో ఓటు వేయమని అభ్యర్థించవద్దన్నారు. 200 మీటర్ల పరిధి

తరువాయి 2లో

## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

సామగ్రి మొత్తం ఒకటికి రెండు సార్లు చెక్ చేసి సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఏఒక్క ఇబ్బంది కూడా రాకుండా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిసి వాటా తేల్చాకే ఎన్నికల నోటిఫికేషన్ జారీ

**ప్రజాపక్షం/మర్రిగూడెం:** కుల గణన లెక్కలు తేల్చి,42 శాతం బీసీ వాటాను తేల్చాకే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని లేకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుస్తామని డాక్టర్ అవ్వారు వేణు కుమార్ తెలిపారు.ఈ సందర్భంగామండల కేంద్రంలో బీసీ నాయకుల మధ్యన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీసీలకు తమ వాటా దక్కటం లేదని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ 42 తమ వాటాను దక్కించుకోవడం బీసీల హక్కు అని అన్నారు. ఆయా పంచాయతీలలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా,ఎంపిటీసీలుగా, జడ్పిటిసిలుగా జనరల్ స్థానాలలో బీసీలు నిలబడి మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక శాతం బీసీలు గెలిచే విధంగా త్వరలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కొట్ల వాసుదేవ్,ఎస్‌బిఎన్ చారి, స్థానిక బిసి నాయకులు ఆకుల రఘుమయ్య, కొంపెల్లి నాగరాజు,మాధవన్ శ్రీనివాస్ గౌడ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

**ప్రజాపక్షం/హాలియా:** కేసీఆర్ దీక్ష తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. డిసెంబర్ 9న నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించమని ప్రకటన చేయడానికి కేసీఆర్ చేసిన దీక్ష కారణమని మంగళవారం దీక్ష విజయ దివస్ కార్యక్రమాన్ని హాలియాలో నిర్వహించారు. తెలంగాణ ఏర్పాటుకు కెసిఆర్ చేసిన దీక్ష కారణమని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ కెసిఆర్ చేసిన ఉద్యమాల ఫలితమే తెలంగాణ ఏర్పాటు జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సుధాకర్, సురభి రాంబాబు, దుండిగల శ్రీను పాల్గొన్నారు.

## అంతా గప్‌చుప్..!

(మొదటి పేజీ తరువాయి)

మైకుల మోతలతో ఇన్ని రోజులు దద్దరిల్లిన గ్రామాల్లో ప్రచారం ముగియడంతో అంతా గప్‌చుప్ అయ్యింది.

**మద్యం షాపుల బంద్...**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎన్నికల ప్రచారం ముగియడంతో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులు మద్యం షాపులను బంద్ చేశారు. పోలింగ్ ముగిసిన తరువాత ఈనెల 11వ తేదీ సాయంత్రం నుండి తిరిగి షాపులు తెరుచుకోనున్నాయి.

**ఐదు అంచెల పోలీస్ భద్రత...**

**1500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు...**

తొలి విడత పోలింగ్ జరుగుతున్న ఏనిమిది మండలాల పరిధిలో ఐదు అంచెల భద్రతను పోలీసులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి కె నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ బూతుల వద్ద, పోలింగ్ లొకేషన్ల వద్ద, 100 మీటర్ల పరిధి, 200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఇద్దరు అదనపు ఎస్‌పిలు, ఏనిమిది మంది డిఎస్‌పిలు, 15 మంది ఇన్స్పెక్టర్లు, 50 మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు, హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులు కలిపి మొత్తం 1500 మందిని నియమించినట్లు వివరించారు. ముందుగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఆన్‌లైన్ వెబ్ కాస్టింగ్ ఉంటుందని, ఆన్‌లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సిసి కెమెరాలు, కెమెరాలతో ఎన్నికలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# మండల రాజకీయాల్లో కొత్త జోష్

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు కన్నా గొప్ప బలం అని పేర్కొన్నారు.

**ప్రచారం వైపు వేగంగా అడుగులు...**

గుర్తులు ఖరారు అయ్యేసరికి అభ్యర్థుల ప్రచారం వ్యూహాలు స్పష్టతతో ఏర్పాటు అవుతున్నాయి. ప్రతి గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని మద్దతుదారులు ఇంటింటికి వెళ్లే ప్రచారం బృందాలను ఇప్పటికే సిద్ధం చేశారు. గ్రామ పెద్దలతో, యువజన సంఘాలతో సమావేశం నిర్వహిస్తూ అభ్యర్థులు తమ గెలుపు అవకాశాలను పెంపొందించుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కొన్నిచోట్ల ప్రచార రథాల రూపకల్పన కూడా పూర్తి దశకు చేరుకుంది. సోషల్ మీడియాలో వీడియోలు అభ్యర్థుల కొటేషన్స్‌తో సేవా చరిత్రను చూపించే విజువల్స్‌ను పార్టీ నాయకులు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. గ్రామాల్లో ముఖ్య కూడళ్ల వద్ద మార్కెట్ ప్రదేశాలలో పోస్టర్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**వాగ్దానాలు, అభ్యర్థుల హామీలు..**

అభ్యర్థులు తమ తమ హామీలను ప్రజల్లో బలంగా వినిపిస్తున్నారు. త్రాగునీరు, రోడ్ల, డ్రైనేజీ, పంటకు సాగునీరు, పెన్షన్లు, గ్రామ అభివృద్ధికి తాము చేసే అంశాలు ప్రచార నినాదాల్లో యువత కోసం క్రీడా వేదికలు, మహిళలకు ఆత్మ సహాయక గ్రూపులకు సహాయం, రైతులకు రుణ సదుపాయ సహాయం, తదితర అంశాలు ప్రచారంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

**గ్రామాలలో చర్చలు వేడెక్కుతున్నాయి**

గుర్తులు ఖరారైన వెంటనే గ్రామాల్లో చర్చలు మరింత రగులుతున్నాయి. ఏ అభ్యర్థి బలమేమిటి.. ఎవరి ప్రచారం గ్రామాల్లో బలంగా ఉన్నది? ఎవరు గెలుపుకు దగ్గరగా ఉన్నారు. అనే ప్రశ్నలు అన్నిచోట్ల వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు, వృద్ధుల నుండి యువత వరకు ఎన్నికలపై ఆసక్తి పెరిగింది. ఎన్నికల వాతావరణం పూర్తిగా వేడెక్కింది. ప్రతి అభ్యర్థి తన గుర్తులను ప్రజల దృష్టిలో బలంగా నిలబెట్టే దిశగా ప్రచారాలు ప్రారంభించనున్నారు. రాబోయే రోజుల్లో రాజకీయ మద్దతుతో ప్రజాబలంతో అభ్యర్థులు భిన్న వాగ్దానాలతో ముందుకెళ్ళనున్నారు. ఎవరు గెలుపు పై వారే ధీమా వ్యక్తం చేస్తూ ముందుకు వెళ్తున్నారు.

## మిర్యాలగూడలో విజయ్ దివస్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** విజయ్ దివాస్ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 29న దీక్షా దివాస్ కార్యక్రమాన్ని ఏ విధంగా విజయవంతం చేశారో అదేవిధంగా విజయ్ దవాదివాస్ కార్యక్రమాన్ని కూడా దిగ్విజయం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీఆర్‌ఎస్ కార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మోసిన్‌అలీ, అన్నభీమోజు నాగార్జునచారి, నల్లమోతు సిద్దార్థ, మగ్దుంపాషా, ఇలియాస్‌ఖాన్, మాజీద్, హెషనాజ్‌బేగం, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎండి.షోయబ్, పెండ్యాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దు

(మొదటి పేజీ తరువాయి)

వరకు టెంట్లు ఏర్పాటు చేయవద్దని, కరపత్రాలను పంచడం, గుర్తులు చూపడం లాంటివి చేయవద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ఇబ్బందులు పెట్టడం, ప్రలోభాలకు గురిచేయడం లాంటివి చేయవద్దని సూచించారు. అపోహలు సృష్టించకుండా తప్పుడు సమాచారం ప్రచారం చేయకుండా ఉండాలన్నారు. సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ నిశిత పరిశీలన ఉన్నదని స్పష్టం చేశారు. ఎవరైనా ఎన్నికల విధానానికి ఆటంకం కలిగించేలా ప్రవర్తించినా తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఎన్నికలు వచ్చే ప్రతిసారి సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. యువత ఆదర్శంగా ఉండాలని కోరారు. విజయోత్సవ ర్యాలీలకు, బాణాసంచాకు, డిజెలకు అనుమతి లేదన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధన ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**1500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు...**

మొదటి విడత ఎన్నికలు జరగనున్న సూర్యాపేట, ఆత్మకూర్(ఎస్), నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి, అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి ఈ ఏనిమిది మండలాల్లో 1500 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికలకు ఐదు అంచెల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదనపు ఎస్‌పిలు 2, డిఎస్‌పిలు 8, ఇన్స్పెక్టర్లు 15, సబ్‌ఇన్స్పెక్టర్లు 50, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు, హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులు కలిపి 1500 మంది నియమించినట్లు వివరించారు. పోలింగ్ బూతుల వద్ద, పోలింగ్ లొకేషన్ల వద్ద, 100 మీటర్ల పరిధి, 200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఆన్‌లైన్ వెబ్‌కాస్టింగ్ ఉంటుందని, ఆన్‌లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సిసి కెమెరాలు, కెమెరాలతో ఎన్నికలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని వివరించారు.

**ఓటర్లకు, అభ్యర్థులకు సూచనలు...**

మీ పేరు తాజా ఓటర్ జాబితాలో ఉన్నదా, లేదా నిర్ధారించుకోవాలి. పోలింగ్ సెంటర్‌కు సెల్‌ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంట ప్రేరేపిత వస్తువు తేవొద్దు, సెల్ఫీలు నిషేధం. మీ పోలింగ్ స్టేషన్ వివరాలు ముందుగానే చూసుకోవాలి. పోలింగ్ రోజున ఎన్నికల సంఘం చూపిన 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఒక్కటైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. తెలియని వ్యక్తులకు ఓటర్ ఐడి లేదా ఓటర్ స్లిప్ ఇవ్వవద్దు. రహస్య పద్దతిలో ఓటు వేయాలి. ఫలానా గుర్తుకు ఓటు వేశానని బయటకు చెప్పవద్దు. కార్యకర్తలు, అభ్యర్థులు ఓటరు స్లిప్స్ పంచవద్దు. పోలింగ్ కేంద్రంలో క్యూలైన్‌లో నిలబడి సిబ్బంది సూచనలు పాటిస్తూ మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలి. వేరొక ఓటరు పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం చట్టరీత్యా నేరం. కౌంటర్ కేంద్రాల వద్ద గుమ్మిగూడడం చట్టరీత్యా అనుమతి లేదు. అలాంటి వారిపై చర్యలు తీసుకోబడతాయి. కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరి.

**జిల్లా వ్యాప్తంగా స్వాధీనం, కేసులు...**

జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో 170 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి గత ఎన్నికల్లో కేసుల్లో ఉన్నవారు, రౌడీలు, పాతనేరస్తులు, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న 1284 మందిని ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగింది. 136 కేసుల్లో రూ. 9.50లక్షల విలువైన 1425 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయగా, 53 లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేయించామన్నారు.

## పది సంవత్సరాల పాలనలో ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వలేదు



కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/మర్రిగూడెం:** గత పది సంవత్సరాల పాలనలో గ్రామాలలో ఒక్క ఇల్లు ఇవ్వలేదని నూతన రేషన్ కార్డులు రాక పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేశామని విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లులు మంజూరవుతున్నాయని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రచార సరళి పరిశీలించడానికి మర్రిగూడెం మండలాల్లోని పలు గ్రామాలలో పర్యటించారు. మిత్రపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు వార్డు మెంబర్లని గెలిపించుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు. సర్పంచులను గెలిపించే బాధ్యత మీదని అభివృద్ధి చేసే బాధ్యత నాదని, ఇతర పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోయి ఇబ్బందులు ఎదుర్కొవద్దని హితవు పలికారు.

## గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా



**ప్రజాపక్షం/గుండాల :** గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రహ్మణపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఆలకుంట్ల సుధాకర్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామ అభివృద్ధితో పాటు గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రామంలో డ్రైనేజీ, వీధి దీపాలు, మంచి నీటి సమస్యలను తీర్చి గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అదే విధంగా గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు, యువతకు చదువుకోవడానికి వీలుగా వసతులను కల్పిస్తానని సర్పంచ్ అభ్యర్థి ఆలకుంట్ల సుధాకర్ గ్రామ ఓటర్లకు హామీ ఇచ్చారు.

## ఎన్జీ కళాశాలలో మెగా జాబ్ మేళా




**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, రసాయన శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బిఎస్‌సి కెమిస్ట్రీ విద్యార్థుల కోసం మెగా జాబ్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్ మాట్లాడుతూ ఈ మెగా జాబ్‌ఫేర్‌లో ప్రముఖ ఔషధ సంస్థలు న్యూల్యాండ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ హానర్ ల్యాబ్ లిమిటెడ్, యూనిట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో పాల్గొన్నాయని తెలిపారు. నియామక ప్రక్రియ అనంతరం హానర్ ల్యాబ్ లిమిటెడ్ సంస్థ ద్వారా 7 మంది విద్యార్థులు, న్యూల్యాండ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ ద్వారా 3 మంది విద్యార్థులను ఎంపిక చేయబడ్డారని తెలిపారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఈ జాబ్‌ఫేర్ ఎంతో ఉపయోగ పడిందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్‌కేసీ సమన్వయకర్త డాక్టర్ ఎం.అనిల్ కుమార్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చదరంగం పోటీలకు తేజ విద్యాలయ విద్యార్థి ఎంపిక




**ప్రజాపక్షం/కోదాడ:** జాతీయ స్థాయి చదరంగం పోటీలకు సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధి కోమరబండ తేజ విద్యాలయ 6వ తరగతి విద్యార్థిని భూక్య యోగిత ఎంపికైనట్లు మంగళవారం ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్చన కల్యాణ మడపంలో తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి అధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో ప్రథమ స్థానం సాధించినదని, 2026 జనవరి 13 నుండి 17 వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో నిర్వహించు జాతీయ స్థాయి చదరంగం పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని డైరెక్టర్ సోమిరెడ్డి, కోచ్ నరసింహారావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## విద్యను ప్రోత్సహించడానికే సర్పంచ్‌గా పోటీ



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** సర్పంచ్‌గా గెలిచి గ్రామంలో విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నట్లు మామిడి వీరస్వామి అన్నారు. మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామంలో స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటానన్నారు. ప్రజల బాగోగులు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జూలూరి బుచ్చయ్య చారి, నాగరాణి, మంగమ్మ, రమాదేవి, వాసరాధ పాల్గొన్నారు.

## డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజు

మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9న విజయ్‌దివాస్‌ను పురస్కరించుకొని మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పేరు తలచకుండా సిఎంకు నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. పంచాయితీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ బలపరచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేంధర్ రావు, ఎస్‌ఏ రజాక్, మాజీ ఎంపిపి గుండగాని కవితారాములు గౌడ్, మాజీ వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బాలెంల గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు మామిడి తిరుమల్ తమ కార్యకర్తలతో కలిసి కార్పోరేషన్ చైర్మన్ సమక్షంలో పార్టీ కండువా కప్పించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ బాలెంల గ్రామంలో మామిడి తిరుమల్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందదాయకమన్నారు. ఆయన చేరికతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం ఖాయం అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శమని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దీక్షాదీవస్ తెలంగాణ చరిత్రలో సువర్ణ అధ్యాయం



మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ వచ్చుడా.... కేసీఆర్ చచ్చుడా అనే నినాదంతో 2009 డిసెంబర్ 09న కేసీఆర్ చేపట్టిన దీక్షా దీవాస్ తెలంగాణ చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం దీక్షా, దీవాస్‌ను పురస్కరించుకుని పట్టణ నాగార్జున సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించి మాట్లాడారు. ప్రస్తుత స్థానిక ఎన్నికలలో బిఆర్‌ఎస్ శ్రేణులు పంచాయితీలో విజయం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణాధ్యాక్షులు ఎస్‌కె నయీం, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, కర్ల సుందర్‌బాబు, రామినేని సత్యం, సంపెట ఉపేందర్, అల్వాల వెంకట్, గంధం శ్రీను, మాజీ కౌన్సిలర్ మేదర లలిత, పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, ఎస్‌కె అబ్బు, సురేష్‌జాని, ఎస్‌కె మజార్, నిస్సార్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** బిఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్ళఖమ్మంపహాడ్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పార్టీ బలపర్చిన మండవ వీరాంజనేయులను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల వల్లనే ఏ అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో తిరిగి బిఆర్‌ఎస్ పార్టీయే అధికారంలోకి రానున్నదని జోస్యం చెప్పారు. అందుకే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను ప్రజలు గెలిపించుకోవాలని కోరారు. గ్రామాలలో ఎక్కడ చూసినా బిఆర్‌ఎస్ పార్టీ వాతావరణం కనిపిస్తుందన్నారు. స్థానిక ఎన్నికల్లో అంతా ఏకమై కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి జీడి బిక్షం, రఫీతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండలంలో ఏకగ్రీవ సర్పంచులు వీరే






**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గరిడేపల్లి మండలంలో మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 8 మంది సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా 8 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మండలంలో మొత్తం 300 వార్డులు ఉండగా 59 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని కోదండరామాపురం గ్రామ పంచాయతీ నుంచి మచ్చ ముత్తమ్మ, కాల్వపల్లిలో సంద్రపంగు బజారమ్మ, మర్రికుంటలో కరణం భద్రయ్య, రాయినిగూడెం గ్రామంలో గుండు రామాంజీ, వెంకట్రాంపురంలో కీసర వెంకటరమణ, మంగాపురంలో బత్తిని అంజయ్య, అప్పిరెడ్డిగూడెంలో ఎడవెల్లి కమలమ్మ, లక్ష్మీపురం గ్రామం లో కుసుమ నర్సిరెడ్డి సర్పంచులు గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు మంగళవారం ప్రకటించారు.








## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని జల్మలకుంట తండ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి భూక్య జామా నాయక్ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని కార్యకర్తలు గడపగడపకూ తీసుకువెళ్ళి, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/మోతె :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల మద్ధతుతో తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి కోల లింగయ్య అన్నారు. మంగళవారం ఆయన గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి పరిష్కారం కానీ ప్రతి పనిని స్థానిక శాసనసభ్యులు పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని చెప్పారు. గ్రామ పంచాయితీ భవనం పాఠశాల భవనం, సిసి రోడ్ల నిర్మాణంతోపాటు త్రాగునీటి సమస్య, వీధి దీపాల సమస్యలు వేగవంతంగా పరిష్కారం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లోకి ఆగని వలసలు

**ప్రజాపక్షం/చివ్వెంల :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్న సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో చేరారు. మండలంలోని వల్లభాపురం గ్రామ పంచాయితీ జగన్ నాయక్‌తండకు చెందిన తేజావత్ లక్ష్మ, బానోతు భీమ్‌సాన్, మాజీ వార్డు మెంబర్ తేజావతు జాను నాయక్, మోత్యానాయక్, సైదా నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సంజీవ నాయక్, మాజీ కౌన్సిలర్ భాషామియా, గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం లింగయ్య, ధరావత్ శీను, పర్వతం తిరుపతయ్య పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు మొత్తం సమాజం నిత్యం అప్రమత్తంగా ఉండాలని పోచంపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై కే.భాస్కర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో పోచంపల్లి టౌన్‌లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ యజమాన్యం సమక్షంలో విద్యార్థులకు సైబర్ నేరాల గురించి ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే పేరుతో అవగాహన సదస్సును ఏర్పాటు చేసి, సైబర్ మోసాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, రాజశేఖర్ లలిత, అంకిత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/రామన్నపేట:** రెండవ విడగత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొని ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, పీవోలు, ఓపీవోలు, జోనల్ ఆఫీసర్లకు, పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అధికారులు సూచించారు. ఈనెల 9, 10న గ్రామపంచాయతీకి సంబంధించిన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఫారం 14 ను నింపి ఎన్నికల డ్యూటీ ఆర్డర్ కాపీ, ఎంప్లాయ్ ఐడీ కార్డు జత చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దానం రామసొక్కం

**ప్రజాపక్షం/వలిగొండ :** నాపై నమ్మకంతో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని గుర్నాథ్‌పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దానం రామసొక్కం అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజలు తమకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తమను ఆశీర్వదిస్తే గ్రామానికి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇస్తూ కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఆర్డీవో కృష్ణారెడ్డి




**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని భువనగిరి రాజస్వ మండలాధికారి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలో గల మండల సమైక్య భవనంలో మహిళా సమభావన సంఘాలకు ఓటు హక్కు పై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మానవహారంలో ఆర్డీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం స్వచ్ఛమైన పాలన అందించే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకోవాలని ఓటుకు నోటుకు అమ్ముడు పోవద్దని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకొని 100 శాతం పోలింగ్ అయ్యేవిధంగా పోలింగ్ అధికారులు ప్రజలు ఓటర్లను చైతన్యవంతులని చేయాలని కోరారు. అనంతరం మహిళా సంఘ సభ్యురాళ్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి, ఏబియం ప్రభాకర్, ఏపియం మీణా, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రజావాణి, సంఘ బంధం సభ్యురాలు దేవరుప్పుల పద్మ, అలివేలు, సీసీలు శ్రీలత, నర్మదా, జిపిఓలు పాల్గొన్నారు.

# స్వీప్ ఓటరు అవగాహన ర్యాలీ




**ప్రజాపక్షం/రామన్నపేట:** మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల నుంచి అధికారులు స్వీప్ (సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) ఓటరు అవగాహన ర్యాలిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ సురేష్, జంగారెడ్డి, తహసీల్దార్ లాల్ బహదూర్, ఎండీపీవో ఎ.రాములు, పోలీస్ ఇన్స్పెక్టర్ నాగరాజులు మాట్లాడుతూ ప్రతి ఓటరు నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, తమ గ్రామంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురిచేసినా తమ ఓటును అమ్ముకోకుండా నిజాయితీతో గ్రామాలను అభివృద్ధి చేసుకునే వారిని ఎన్నుకోవాలని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఒక్క ఓటుతో గెలుపు ఓటమిలు తారుమారు అవుతాయని అన్నారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మండల అధికారులు, మహిళలు స్వప్న, లత, తస్లీమా, అనిత, మంజుల, జయమ్మ, రజిత, విద్యార్థులు, ఏపీఎం జాని, ఏపీవో వెంకన్న, సీసీ నర్సింహా, వెంకటేశ్వర్, నర్సిరెడ్డిలు, వీవోఏలు హాజరయ్యారు.

# నమ్మించి మోసం చేయడం పైళ్ల శేఖర్ రెడ్డికే చెల్లుతుంది

మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిపై ధ్వజమెత్తిన గంగదారి రాములు



**ప్రజాపక్షం/వలిగొండ :** మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిది నమ్మించి మోసం చేసే నైజమని జిల్లా సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, మాజీ చైర్మెన్ గంగధారి రాములు పేర్కొన్నారు. మంగళవారం ఆయన వలిగొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలియని వ్యక్తికి కార్యకర్తల బాగోగులు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. పదేళ్ల ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ పదేళ్ల పాటు పైళ్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగినప్పటికి నియోజకవర్గంలో కనీసం వెయ్యి మంది కార్యకర్తల్ని కూడా గుర్తించలేని అసమర్థత రాజకీయాలకు కేరాఫ్ పైళ్ల శేఖర్ రెడ్డి అని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల్ని, నాయకులను చాలా మందిని అణచివేసే విధంగా ఆయన రాజకీయాలు సాగుతున్నాయని ఆరోపించారు. గతంలో తాను కూడా పైళ్ల శేఖర్ రెడ్డి చేతిలో మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తనలాగే మోసపోయిన బాధిత నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చాలామంది ఉన్నారని బయటకి చెప్పుకోలేక గత్యంతరం లేక మదన పడుతున్నారని అన్నారు. పైళ్ల శేఖర్ రెడ్డి స్వార్థపూరిత రాజకీయాలతో విసుగు చెంది పార్టీ సభ్యత్వనికి రాజీనామా చేసినట్లు రాములు ప్రకటించారు. త్వరలో తన రాజకీయ భవిష్యత్తును ప్రకటిస్తానని పేర్కొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి



ఏడుమేకల అశోక్

**ప్రజాపక్షం/వలిగొండ :** గుర్నాథ్‌పల్లి గ్రామ అభివృద్ధి కోసం ఓ సైనికుడిలా పనిచేస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలంటూ గ్రామ ప్రజలు యువతి, యువకులు, విద్యావంతులు చేతి వృత్తిదారులు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఏడు మేకల అశోక్ ఓటర్లను కోరారు. మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా ఒక అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాబట్టి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## సర్పంచ్‌గా ఆశీర్వదించండి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా నిల్చున్న తనను ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరుతూ సింగం సరస్వతి, వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేసే నాయకులని ఎన్నుకోవాలని, గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తనను అధిక మెజారిటీతో సర్పంచ్‌గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నా..



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** జూలూరు గ్రామ ప్రజల కోసం అభివృద్ధే ధ్యేయంగా పార్టీ పట్ల నిబద్ధతో పని చేస్తున్నా.. మీ ఇంటి బిడ్డగా ఓటు వేసి దీవించమని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాసుల అంజయ్య గౌడ్ గ్రామ ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక సంస్థల ఎన్నికలు మరి కొన్ని రోజుల్లో జరగనున్న నేపథ్యంలో ఆయన ప్రచారం చేస్తూ గ్రామ ప్రజలకు అధికారం లేకున్నప్పటికీ సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఎన్నో పనులను ప్రజల కోసం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం కోసం పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందిన తనను గెలిపిస్తే ఎన్నడూ చూడని విధంగా అన్ని రంగాలలో ఆదర్శ గ్రామంగా మండలంలో మేజర్ గ్రామపంచాయతీ పేరు నిలబెట్టి తీరుతానని శపథం పూనారు.

## గ్రామ అభివృద్ధి కోసం కృషి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీబీనగర్ పట్టణాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి గ్రామాల్లో నెలకొన్న మంచినీటి సమస్య, మురికి కాలువ నిర్మాణము, సీసీ రోడ్ల నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, హాలియా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, పంజాల వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట పట్టణ కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో కాంగ్రెస్ మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంపిణి చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దిన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టె సంతోష్‌కుమార్, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గరికె సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ పాల్గొని సోనియా గాంధి చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బూడిద భాస్కర్, నాయకులు ధ్యాన బోయిన బొందయ్య, పోచయ్య, దార్ల దుర్గయ్య, జేరిపోతుల చంద్రయ్య, సాయి, పవన్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని రావులపెంట గ్రామం టిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల మేకల నరసయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు,ఈపార్టీలో చేరిన వారిలో టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పిండి సతీష్ రెడ్డి జనరల్ సెక్రెటరీ వల్లపూదాస్ మల్సూర్,యాదవ సంఘం నాయకులు గంధ్ర రాము గుర్రం రాజశేఖర్ రెడ్డి చిట్యాల పవన్ శీలం ఆదిత్య శీలం సైదులు తమ్మిశెట్టి వెంకన్నలు ఉన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సేవలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం వారికి ఎంతో నచ్చయని ప్రజల కోసం పనిచేసే నాయకుని వెంట ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు.

## శ్రీసాయినాధుని 19వ వార్షికోత్సవాలు



**ప్రజాపక్షం/గుండాల:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని శ్రీసాయిబాబా ఆలయ 19వ వార్షికోత్సవాలు ఈనెల 17, 18తేదిలలో నిర్వహించడం జరుగుతుందని. 17వ తేది బుధవారం శ్రీ సాయిబాబా అభిషేకం, అర్చన, మంటపారాధన, రుద్రాభిషేకం, 18వ తేది గురువారం అభిషేకం, అర్చన, హోమం, పూర్ణాహుతి ఆశీర్వచనం అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేసి మహా అన్నప్రసాద వితరన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి




**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** ఈ నెల 11 న జరగబోయే మొదటి దశ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ ఉమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 29 గ్రామ పంచాయతీల గాను రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 27 గ్రామ పంచాయతీలలో 27 సర్పంచ్ స్థానాలకు, 246 వార్డ్ లకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. సర్పంచ్ స్థానానికి 88 మంది అభ్యర్థులు, వార్డ్ మెంబర్ల స్థానానికి 538 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు. మండలం మొత్తంలో 42వేల 426 ఓటర్లు ఉండగా ఇందులో 20,821 మంది పురుషులు గాను, 21,604 )లు,1 ట్రాన్సజేండర్ గా ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.ఈ సమావేశం లో ఎంపీవో సుధాకర్ పాల్గొన్నారు.

# మైనార్టీ సమస్యలపై ఊసెత్తని ముఖ్యమంత్రి



**ప్రజాపక్షం/దేవరకొండ:** ప్రజా పాలన విజయోత్సవాల పేరు తో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండలో నిర్వహించిన సభకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముస్లిం, మై నార్టీ సమస్యల పట్ల ఏ మాత్రం స్పందించకపోవడం విచారకరమని బిఆర్ఎస్ దేవరకొండ నగర ఉపాధ్యక్షులు య ఒడి.ఇలియాస్ పటేల్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వ చ్చి రెండేళ్లు పూర్తైన రాష్ట్రంలో ఏ ఒక్క ముస్లిం మైనార్టీ సమస్యల పరిష్కారం కాలేదని, మస్జీద్ ఇమామ్, మౌజన్ల వేతనా లు పెంచుతామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దానిని పూర్తిగా విస్మరించిందని, ఇచ్చే వేతనాలు కూడా నెలనెల ఇవ్వకపోవడం ద్వారా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని తెలిపారు. పెళ్లిళ్ళు చేసుకొని ఏడాది పూర్తవుతు న్న షాదీ ముబారక్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలలు భ్రష్టుపట్టిపోతున్నాయని, నగరంలో షాదీఖానా, ఉర్దూ మీడియం పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, ఇప్పటి వరకు ఒక్క మైనార్టీ కమ్యూనిటి హాల్, ఉర్దూ కళాశాల లేకపోవడం దేనికి నిదర్శనం అని అన్నారు. మైనార్టీ యువతకు రుణాలు క ల్పించి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాల్సి న ప్రభుత్వం దానిని పూర్తిగా విస్మరించిందని ఎద్దేవా చేశా రు. ముఖ్యమంత్రి వస్తే తమకు బాదలు చెప్పుకోవాలని చూసి న ప్రజలు నిరాశ ఎదురైందని, కేవలం కేసీఆర్‌ను విమర్శించే ందుకు సిఎం టూర్ పెట్టుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# ఎన్నికలు సంపూర్ణ అవగాహనతో నిర్వహించాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులు సంపూర్ణ అవగాహనతో ఎన్నికలను నిర్వహించాలని ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. మిర్యాలగూడ మండలంలో ఈనెల 14న జరిగే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే అధికారుల ఎన్నిక విధులపై అవగాహన కలిగి ఉండి ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడానికి శిక్షణ కార్యక్రమాన్ని శిక్షకులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని పూర్తి అవగాహన చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మాతంగి రమేష్, ఎంఈవో బాలునాయక్, మండల పరిషత్ సూపరింటెండెంట్ కరుణాకర్, ట్రైనర్లు సైదిరెడ్డి, గుడిపాటి కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి - గాయం ఉపేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ పాలనలో గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాల్వపల్లి గ్రామ మిత్రపక్షాలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జంగిలి శివలీలను గెలిపించాలని మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, నాయకులు దేశిడి శేఖర్‌రెడ్డి, లింగయ్య, సైదులు, రామకృష్ణరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# దశాబ్దాల కల నెరవేర్చిన సోనియా గాంధీ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** యుపిఏ చైర్పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సోనియా గాంధీకి జేజేలు పలికారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురు కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్నా కైలాస్ నేత మాట్లాడుతూ ఈ దశాబ్దాల కల నెరవేర్చిన తెలంగాణ ప్రజల దేవతగా నిలిచారని అలాంటి మహోన్నతమైన వ్యక్తిత్వం గల సోనియా గాంధీ నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యంతో ఉండాలన్నారు. సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఇందిరమ్మ చీరలు ఇదే ఈ దేశానికి ఆదర్శ సంక్షేమ పథకాలు అందించిన రేవంత్ రెడ్డి సర్కార్ 2029లో మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ బోడ స్వామి సీనియర్ నాయకులు కిన్నెర శీను, ఐఎన్టీయూసీ అంబటి సోమన్న, జిల్లా వెంకటేశ్వర్లు కుకుడాల ఆంజనేయులు, ఎండి ముంతాజ్ అలీ, చింతమల వెంకటయ్య, రమణయ్య, కన్నారావు, శివ గౌడ్, పరమేష్ ,శివ, మధు చౌదరి, ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్, ఎస్సి సెల్, బీసీ సెల్, ఐఎన్టియూసీ, మైనార్టీ సెల్, లీడర్స్ తదితరులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**నల్లగొండటౌన్:** ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీది త్యాగాల కుటుంబం అని నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారు.మంగళవారం సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని పదవిని సైతం చేపట్టే అవకాశం ఉన్న సోనియా గాంధీ కుటుంబం ఆ పదవిని తృణప్రాయంగా వదులుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్,బొజ్జ శంకర్,ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు ఇటికాల శ్రీనివాస్, నల్లగొండ అశోక్, కాశీరాం, పెరిక చిట్టి,నాగరాజు,యాదగిరి, ఎగ్గడి సుజాత, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేస్తా



**ప్రజాపక్షం/మునగాల:** సర్పంచ్‌గా గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి ఉప్పుల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బరాఖత్ గూడెం గ్రామంలో 7,8 వార్డులలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆ వార్డు మెంబర్లతో కలిసి ఇంటింటి తిరిగి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఓటర్లు ఉంగరం గుర్తుకు ఓటువేసి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నాగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, ఫించన్లు, రేషన్‌కార్డులు అందిస్తామని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ల సహకారంతో గ్రామానికి ఎక్కువ నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. బరాఖత్‌గూడెం నుండి పోలేనిగూడెం వెళ్లే రహదారిలో అండర్ డ్రైనేజీ నిర్మాణం చేయిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రణబోతు జ్యోతి రామిరెడ్డి, గోవింద సైదమ్మ, నాయకులు ఏనుగుల నాగేశ్వరరావు, కాలే సామ్యేలు, రణబోతు రామిరెడ్డి, జెట్టి వీరారెడ్డి, వీరబాబు, యాదగిరిరెడ్డి, రామనర్సిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు

## విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్):** తాటికల్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు, నకిరేకల్ పట్టణానికి చెందిన పండుగ తిరుమలయ్య తన మనవడు విశృద్ పుట్టినరోజు సందర్భంగా తాటికల్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పెన్నులు తదితర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞాపూర్ వెంకన్న మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోసంగి హరిశ్చంద్ర, డాక్టర్ సాగర్ల సత్తయ్య, లొట్లపల్లి కోటయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపలి:** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎన్నికల నియమావళిని పోటీ చేసే అభ్యర్థులు ఖచ్చితంగా పాటించాలని కొండమల్లేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్‌లు అన్నారు. మండల పరిధిలోని చింతకుంట్ల, కొర్ర తండా, చింతచెట్టుతండా, గుమ్మడవెల్లి గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించి ఎన్నికల నియమావళిపై అభ్యర్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోటీ చేసే అభ్యర్థులు చట్టానికి లోబడి ప్రవర్తించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వివిధ పార్టీ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఓటు హక్కుపై స్లీప్ ప్రోగ్రాంలో భాగంగా భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటు వేసేలా చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఓటు వేసే సందర్భంలో డబ్బు, మధ్యానికి లోను కాకుండా నిజాయితీతో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, తాసిల్దార్ అంజిరెడ్డి, ఐకెపి ఎపిఎం మల్లేష్, ఉపాధి హామీ ఎపిఓ బాలస్వామి, స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులు, జిల్లా పరిషత్ ఉన్నట పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి ఓటెయ్యండి

### బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ల పద్మ మోహన్ రెడ్డి

**ప్రజాపక్షం/వలిగొండ :** నాపై నమ్మకం ఉంచి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని పైల్వాన్‌పురం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ల పద్మమోహన్ రెడ్డి అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇస్తూ కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

## పండ్ల పంపిణీ



**ప్రజాపక్షం/మోటకొండూరు :** కేసిఆర్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి విరమించిన విజయ్ దివాస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి వడ్డెబోయిన శ్రీలత, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, ఆలేరు మార్కెట్ మాజీ డైరెక్టర్ అనంతల జంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బొట్ల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యండి బురాన్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్, మండల నాయకులు సిరబోయిన నర్సింగ్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, బొలగాని లక్ష్మీ నారాయణ, బొబ్బలి బుచ్చిరెడ్డి, కొండమడుగు వీరనర్సయ్య, బొబ్బలి చంద్రారెడ్డి, కీర్తి విజయ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి పలువురి బహిష్కరణ

**ప్రజాపక్షం/చింతపల్లి :** కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్న పలువురిని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉజ్జిని హేమలత నరెందర్‌రావు, సంతోషరావు, మాజీ ఎంపిటిసి కంబాపల్లి స్వాతి యాదయ్య, నాగమళ్ల కవిత, యాదగిరి, గుణమోని సైదులు, కంబాలపల్లి సైదులు, నరేష, కుర్మేటి మంజుల, లక్ష్మణ్, తూళ్ళ రమేష్, అయిలమ్మ, జక్కుల శేఖర్, కోట్ల రాజేందర్‌రావులను కాంగ్రెస్ పార్టీ నుండి తక్షణమే బహిష్కరిస్తున్నట్లు నాగభూషణ్ తెలిపారు.

## హోరాహోరీగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

### ప్రజల ఆశీర్వాదంతో కుంభం వెంకటపాపి రెడ్డి



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కుంభం వెంకట్ పాపిరెడ్డికు భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆశీర్వాదం తెలిపారు. స్వర్గీయ కుంభం రమణారెడ్డి ఆశయాలను సాకారం చేసే నాయకుడిగా పాపిరెడ్డికి నాయకులు, కార్యకర్తలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పట్టణంలోని 10వ వార్డులో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పాపిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని అభ్యర్థికి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా అభ్యర్థి కుంభం వెంకట్ పాపిరెడ్డి మాట్లాడుతూ వలిగొండ అభివృద్ధే నా లక్ష్యం నన్ను ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో పాల్గొన్న స్థానిక నాయకులు, కార్యకర్తలు పాపిరెడ్డిని నిస్వార్థంగా పనిచేసే అభ్యర్థిగా అభివర్ణిస్తూ, ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## మేజర్ గ్రామపంచాయతీలో ఏడవ వార్డు ఏకగ్రీవం



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలోని ఏడవ వార్డు గొలుసుల శాంతి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినందున గ్రామపంచాయతీ సెక్రటరీ నాగరాజు మరియు బిల్ కలెక్టర్ బాబు చేతిల మీదుగా గ్రామపంచాయతీ వార్డు సభ్యులు నియామక పత్రం అందజేశారు. ఏడవ వార్డు సభ్యురాలుగా గొలుసుల శాంతి నరసింహ మాట్లాడుతూ మాకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు మరియు వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కనకల కిష్టయ్య, బతిని లింగయ్య, పబ్బు సురేందర్, బత్తిని సహదేవ్, బిజెపి నాయకులు బచ్చు శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, పోలేపాక జానకి రాములు, ఎల్లంకి నాగరాజు, బత్తిని పొండు, బత్తిని నగేష్, బత్తిని సైదులు, మైసొల్ల రామనర్సు, కూర వెంకటేశం, పసునూరి లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం బండసోమారంలోనే







### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలం బస్వాపూర్ అభ్యర్థి చిక్కుల వెంకటేష్‌ను, బండసోమారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నానం కృష్ణ బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బండసోమారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకొని పైలేట్ ప్రాజెక్టు కింద బండసోమారం గ్రామం అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేశామని అన్నారు. అదే విధంగా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో బండ సోమారం ఇంచార్జ్ ఎండీ మజహర్, చల్లగురుగుల రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** లింగాల గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదిస్తే సర్పంచ్‌గా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కేసిరెడ్డి వాసవి కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లింగాల గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో లింగాల గ్రామస్తుల ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు తాను అహర్నిశలు కష్టపడతానని, గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజి పనులను, అర్హులైన వారికి పెన్షన్స్, ఇందిరమ్మ ఇండ్లను ఇప్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామంలోని సమస్యలను తీర్చేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మామిడి సైదులు, గార్లపాటి చంద్రారెడ్డి, నల్లపు రవి కిషోర్, కేసిరెడ్డి దుర్గారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బండసోమరంలో బిజెపి నాయకుల ప్రచారం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండల పరిధిలోని బండసోమరం గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచి అభ్యర్థి నల్ల మాసు రాజయ్య గౌడ్ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇన్చార్జ్ పాశం భాస్కర్, మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి, మండల ఇన్చార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, నల్ల మాస వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, క్యాసాని శ్రీనివాస్ యాదవ్, మట్ట ఆంజనేయులు గౌడ్, బూత్ అధ్యక్షులు రవికుమార్, భువనగిరి సిద్దు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లి సర్పంచ్‌గా నల్ల సుమిత



**ప్రజాపక్షం/చింతపల్లి :** మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా నల్ల సుమిత రఘుమారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక ఎంపీడీవో సుజాత తెలిపారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్‌గా సుమిత రఘుమారెడ్డి తోపాటు మరో ఎనిమిది మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుమిత రఘుమారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మల్లారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు ప్రజలకు ఆమె ధర్యవాదాలు తెలిపారు.

## తక్కళ్ళపల్లి సర్పంచ్‌గా అంజయ్య



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని తక్కళ్ళపల్లి గ్రామ సర్పంచ్‌గా మేడపు అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తక్కళ్ళపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎస్టీకి రిజర్వు కావడంతో గ్రామంలో ఎస్టీ కుటుంబం నుంచి అంజయ్య ఒక్కరే ఉండడంతో గ్రామ సర్పంచిగా ఎన్నిక కావడానికి అవకాశం దక్కింది. మండలంలో 36 గ్రామపంచాయతీలు ఉండగా తక్కళ్ళపల్లి గ్రామపంచాయతీ ఎస్టీకి రిజర్వ్ కాగా అంజయ్యకు ఒకరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో మరో అభ్యర్థి నామినేషన్ చేసే అవకాశం లేకపోవడంతో సర్పంచ్‌గా అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నిక కోసం అభ్యర్థులు పలు పార్టీల నుండి బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కుర్మేడు ఎన్నికల క్లస్టర్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో సుజాత ఏకగ్రీవ ఎన్నిక వివరాల పత్రాలను అంజయ్యకు అందజేశారు. ఎమ్మెల్యే బాలునాయక్, గ్రామ పెద్దలు, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి అందేలా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.